తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 234
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 08-04-2024



KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009




# సరిహద్దులో జరిగిన ఎన్ కౌంటర్ బూటకం

- రేవంత్ సర్కార్ బాధ్యత వహించాలి- మావోయిస్టుల లేఖ

ఛత్తీస్ గడ్ తెలంగాణ సరిహద్దులో జరిగిన ఎన్ కౌంటర్ కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని మావోయిస్టులు హెచ్చరించారు. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్స్ పై ములుగు జిల్లా ఎస్పీ పథకం ప్రకారం ఎన్ కౌంటర్ కు పాల్పడ్డాడని ఆరోపించారు. తప్పకుండా ఆ ఎన్ కౌంటర్ కు నెత్తుటి బాకీ తీర్చుకుంటామని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరిసీతరామరాజు డివిజన్ కమిటీ ఆజాద్ పేరిట విడుదలైన లేఖలో హెచ్చరించారు.

**మావోల లేఖ పూర్తి సారాంశం...**

“ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజ్యం స్వభావం మారడం లేదు. ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులపై ...మిగతాది 2 లో



# 10న సిరిసిల్లలో బండి సంజయ్ 'నేతన్న దీక్ష'

సిరిసిల్లలో “వస్త్ర పరిశ్రమలు మూతబడి నెలలు గడుస్తున్నా పట్టించుకోరా? తినడానికి తిండిలేక నేతన్నలు చస్తున్నా చలించరా? ఆదుకోవాల్సిన పాలకులు రాజకీయాలకే పరిమితమవుతారా?”అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. సిరిసిల్లలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుడు లక్ష్మీనారాయణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక ఇబ్బందులతోనే లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకుని వెంటనే ఆయన కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న లక్ష్మీనారాయణ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేత కార్మికులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు బిజెపి ఎంపీ బండి సంజయ్. బతుకమ్మ చీరల బకాయిలు రూ.270 కోట్లు చెల్లించకపోవడంతోపాటు కొత్త ఆర్డర్లు ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో వస్త్రపరిశ్రమలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు భిక్షాటన కూడా ...మిగతాది 2 లో



# ఛీ.. ఛీ... చిర్యాల! ఈ గ్రామానికి ఏమైంది..!?

- అమ్మో ... ఈ మాజీకి అన్నీ... ఎక్కువే...!
- ఇష్టారీతిగా వ్యవసాయ భూమిలో అక్రమ షెడ్ల నిర్మాణం.
- పర్మిషన్లు ఎక్కడ? ఎలా నిర్మిస్తారు? అని అడిగినందుకు..?
- పంచాయతీరాజ్ అధికారులపై దురుసు ప్రవర్తన...!
- అక్షరాల్లో రాయలేని బూతు పురాణంతో శివంగి అయిన సదరు మాజీ సాబ్...
- పర్మిషన్లు మనకెందుకు !? వేరే వాళ్లకు వర్తిస్తాయి!
- అదే ఆయన ధైర్యం.. శ్రీ.. శ్రీ... శ్రీనివాసుని భూలోక లీలలు...

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని చీర్యాల గ్రామం లో అనేకమైనటువంటి అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇక ఆ గ్రామ కంఠ పరిధిలో అక్రమ నిర్మాణాలు అంతు చిక్కకుండా యదేచ్ఛగా తమకు ఇష్టం వచ్చినట్టుగా నిర్మించుకుంటున్న తీరు చూస్తే... ఔరా.!
అని ముక్కున వేలేసుకోక తప్పదు.. ...మిగతాది 2 లో

# చూపుడు వేలు కోసుకుని.. కాళీ మాతకు ప్రార్థనలు



- 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి ప్రధాని మోదీ హ్యాట్రిక్ కొట్టాలని.. ఓ కర్ణాటక వాసి.. తన చూపుడు వేలును కోసుకున్నాడు. అనంతరం కాళీ మాతకు ప్రార్థనలు చేశాడు.

ఇండియాలో 2024 లోక్‌సభ ఎన్నికల హడావుడి తారస్థాయిలో ఉంది. ర్యాలీలు, బహిరంగ సభలతో అన్ని పార్టీలకు చెందిన అగ్రనేతలు బిజీబిజీగా గడుపుతున్నారు. వీటన్నింటి మధ్య.. కర్ణాటకలో జరిగిన ఓ ఘటన ఇప్పుడు వార్తలకెక్కింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఎన్నికల్లో గెలవాలని ప్రార్థిస్తూ, ఓ వ్యక్తి.. తన చూపుడు వేలును కోసుకున్నాడు...

**మోదీ గెలవాలని చూపుడు వేలు కోసుకున్న వ్యక్తి..**

పలు మీడియా కథనాల ప్రకారం.. కర్ణాటకలో నివాసముండే అరుణ్ వర్నేకర్ కు మోదీ అంటే చాలా అభిమానం. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ గెలవాలని.. తన చూపుడు వేలును కోసుకున్నాడు అరుణ్. మోదీ కోసం తన చూపుడు వేలును కాళీ మాతకు బలిదానంగా ఇచ్చాడు... “వర్నేకర్.. తన చూపుడు వేలును కోసుకున్నాడు. ఆ తర్వాత.. రక్తంతో నిండిన చెయ్యితో.. “అమ్మా ఖాళీ మాతా.. మోదీ బాబా అందరి కన్నా గొప్పవారు. ఆయన్ని నువ్వే రక్షించాలి. మోదీని గెలిపించాలి,” అని రాశాడట... మోదీ అంటే వర్నేకర్‌కి పిచ్చి ప్రేమ.. ఇప్పటికే.. ఆయన ఇంట్లో మోదీకి ఓ గుడి కూడా కట్టాడు. అందులో మోదీకి నిత్యం పూజలు చేస్తూ ఉంటాడు... ఈ మధ్య కాలంలో.. మోదీపై అభిమానాన్ని చాలా మంది చిత్ర విచిత్రంగా ప్రకటిస్తున్నారు.

అరుణ్ వర్నేకర్ తన చూపుడు వేలు కోసుకున్నాడు. కాగా.. తెలంగాణకు చెందిన ఓ వ్యక్తి.. తన కూతురు పెళ్లి సందర్భంగా పంచిన వెడ్డింగ్ కార్డుతో మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. “మాకు గిఫ్ట్‌లు వద్దు.. మోదీకి ఓటు వేయండి” అంటూ ప్రచారం చేశాడు. ఇండియాలో జరుగుతున్న ఎన్నికల సర్వేలు చూస్తుంటే.. అరుణ్ వర్నేకర్ చూపుడు వేలు త్యాగం ఫలించేదట్టే ఉంది. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన దాదాపు అన్ని సర్వేలు.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ విక్టరీ ఖాయమనే చెబుతున్నాయి. ఇదే నిజమైతే.. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత.. భారత దేశానికి వరుసగా మూడుసార్లు ప్రధాని బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు మోదీ. మోదీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు బీజేపీ కూడా శ్రమిస్తోంది. మోదీ మేనియాను ప్రజల్లోకి తీసుకెళ్లి.. ఓటర్లను తమవైపు తిప్పుకుంటోంది. మరి ఎన్నికల సర్వేలు చెబుతున్నవి నిజం అవుతాయా? మోదీ హ్యాట్రిక్ కొడతారా? లేక విపక్ష ఇండియా కూటమి షాక్ ఇస్తుందా? అన్న ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే.. ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4 వరకు ఎదురు చూడాల్సిందే...

# లగ్జరీ వాచీల స్మగ్లింగ్ కేసు

- మంత్రి పొంగులేటి కుమారుడికి కస్టమ్స్ నోటీసులు



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్షరెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు నోటీసులు జారీచేశారు. లగ్జరీ వాచీల స్మగ్లింగ్ ఆరోపణలపై కస్టమ్స్ అధికారులు నోటీసులు పంపారు. అయితే కస్టమ్స్ అధికారులు ముందు ఈ నెల 4న హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. అయితే ఈ నెల 3న కస్టమ్స్ కు పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి లేఖ రాశారు. తాను డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నట్లు తన లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ తర్వాత విచారణకు హాజరవుతానని లేఖలో తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్షరెడ్డి అక్రమంగా తరలిస్తున్న లగ్జరీ వాచీలను కొనుగోలు చేశారన్న ఆరోపణలపై చెన్నై కస్టమ్స్ సమన్లుజారీ చేసింది. ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి చెన్నై వచ్చిన ఓ భారతీయుడి నుంచి రూ.1.73 కోట్ల విలువైన లగ్జరీ వాచీ లను ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. క్రిప్టో కరెన్సీ, హవాలా లావాదేవీలను ఉపయోగించి నవీన్ కుమార్ అనే మధ్యవర్తి ద్వారా హర్షరెడ్డి ఒక లగ్జరీ వాచీ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సింగపూర్ నుంచి చెన్నైకి ముబీన్ అనే వ్యక్తి లగ్జరీ వాచీ లను స్మగ్లింగ్ చేశాడని కస్టమ్స్ అధికారులు తెలిపారు. ముబీన్ తెచ్చిన వాచీలను మధ్యవర్తి నవీన్ కుమార్ ద్వారా హర్షరెడ్డి కొనుగోలు చేసినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు చెప్పారు. అయితే ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని పొంగులేటి హర్షరెడ్డి తెలిపారు. వాచీ ల తరలింపులో ...మిగతాది 2 లో



# సాయన్న కుటుంబానికే సీటు

- కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత?
- ఉప ఎన్నికల అభ్యర్థిగా సాయన్న కుమార్తె నివేదిత పేరును బీఆర్ఎస్ దాదాపుగా ఖరారు

**జయభేరి, హైదరాబాద్ :**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థినిఆ పార్టీ దాదాపుగా ఖరారు చేసింది. దివంగత సాయన్న కూతురు నివేదిత పేరును కేసీఆర్ దాదాపుగా ఫైనల్ చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పనిచేసిన సాయన్న గుండె పోటుతో మరణించగా...ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాయన్న కూతురు లాస్య నందిత పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఓఆర్ఆర్ పై జరిగిన ప్రమాదంలో లాస్య నందిత మరణించారు. దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ బై ఎలక్షన్ నిర్వహిస్తారు. అయితే ఈ స్థానం నుంచి దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత చెల్లెలు నివేదితకు బీఆర్ఎస్ సీటు కేటాయించింది.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో ఆదివారం సమావేశమయ్యారు. వరంగల్ లోక్ సభ స్థానం, కంటోన్మెంట్ ఉపఎన్నిక అభ్యర్థి ఖరారుపై నేతలతో చర్చించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, దివంగత సాయన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం ఎస్సీ రిజర్వ్‌డ్. ఇక్కడి నుంచి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జి.సాయన్న విజయం సాధించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న సాయన్న 2023 ఫిబ్రవరిలో గుండెపోటుతో మరణించారు. గత నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాయన్న కుమార్తె ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎన్ కౌంటర్ బూటకం

తెలంగాణ, చత్తీస్ఘడ్ మహారాష్ట్ర పోలీసులు రాజ్యహింసకు తెగబడుతున్నారు. కార్పోరేట్ కంపనీల అడుగులకు మడుగులొత్తేలా వారు పనిచేస్తున్నారు. ఈ హింసలో పార్టీలకు ఎలాంటి భిన్నాభిప్రాయం లేదు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అన్ని పార్టీలదీ ఒకటే వ్యూహం, ఒకటే దారి. మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నా పాలించే విధానంలో ఎలాంటి మార్పు లేదు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న విలువైన ఖనిజాలు, వనరులను పెద్ద పెద్ద కంపనీలకు, సామ్రాజ్యవాద తొత్తులకు గుండుగుత్తగా తాకట్టు పెట్టే క్రమంలో అక్కడ ఉన్న ఆదివాసీ ఉద్యమాలను రాక్షసంగా అనగదొక్కుతున్నారు. దండకారణ్యం అంతా పోలీసు క్యాంపులతో నింపేస్తున్నారు. ఓ పక్క డ్రోన్లు, హెలీకాప్టర్లతో ఆకాశ మార్గంగుండా దాడులు చేస్తున్నారు. ఇటీవల కాలంలో మహారాష్ట్ర సరిహద్దులో ముగ్గురు కామ్రేడ్స్ పై విషప్రయోగం చేసి పట్టుకొని అతి కిరాతకంగా హింసించి ఎన్ కౌంటర్ కథలల్లారు. ఈ రోజు బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పూజారికాంకేర్ తెలంగాణ గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ, కోబ్రా పోలీసులకి మావోయిస్టులకు మధ్య జరిగిన భయంకర యుద్ధంలో మా కామ్రేడ్స్ ముగ్గురు అమరులయ్యారు" అని లేఖలో పేర్కొన్నారు. "తెలంగాణ ఎస్ జెడ్సీ సభ్యులు కామ్రేడ్ సాగర్ తో పాటు కామ్రేడ్ మణిరాం (ఏసీఎం) మరో కామ్రేడ్ ముగ్గురూ అమరులయ్యారు. వారికి మావోయిస్టు పార్టీ ఎర్రెర్ర విప్లవ జ్యోహార్లు అర్పిస్తుంది. వారి పోరాట పఠిమను కొనియాడుతూ వారికి లాల్ సలాంలు తెలుపుతుంది. వారి ఎన్ కౌంటర్ కు కారకులైన ములుగు ఎస్పీ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పరిపాలించిన కేసీఆర్ మావోయిస్టు ఎజెండానే తన జెండాఅని అధికారం చేపట్టాక మావోయిస్టు నిర్మూలించడానికి ఒక నియంతగా వ్యవహరించాడు. అదే తరహాలో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను పరిరక్షిస్తానని ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతానని చెప్పి మావోయిస్టు పార్టీపై తన పోలీసు బలగాలతో దాడులు చేపిస్తూ పాలించే వాళ్ళంతా ఒకే గూటి పక్షులని రాజ్యహింసలో ఒకరిని మించిన వారు ఇంకొకరు అన్నట్లు కార్పోరేట్ ఏజెంట్లేనని రుజువు చేసుకున్నాడు. ఈ ఎన్కౌంటర్లకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డిదే పూర్తిబాధ్యత అవుతుందని హెచ్చరిస్తున్నాం. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మా కామ్రేడ్స్ పై ములుగు జిల్లా ఎస్పీ పథకం రచించి ఈ ఎన్ కౌంటర్ కు పాల్పడ్డాడు. తప్పకుండా ఈ ఎన్ కౌటర్ కు నెత్తుటి బాకీ తీర్చుకుంటాం" అని అజాద్ ప్రకటనలో హెచ్చరించారు..

## సిరిసిల్లలో బండి సంజయ్..

చేసినా స్పందించడం లేదని..ఇది మంచి పద్ధతి కాదన్నారు . తక్షణమే చనిపోయిన లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని నష్టపరిహారం అందించి నేతన్నల్లో భరోసా నింపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రూ.270 కోట్ల బకాయిలను చెల్లించి కొత్త ఆర్డర్లు ఇచ్చి వస్త్ర పరిశ్రమ యధావిధిగా కొనసాగేలా చూడాలన్నారు. 50 శాతం విద్యుత్ సబ్సిడీని పునరుద్ధరించి, యార్న్ సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని, అంతిమంగా నేతన్నలకు భరోసా ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. దీనిపై గతంలో సీఎంకు లేఖ రాశానని అయినా స్పందన లేకపోవడంతో నేతన్నలకు అండగా, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు ఈనెల 10న ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సిరిసిల్లలో 'దీక్ష' చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దీక్షకు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

## సాయన్న కుటుంబానికే సీటు

లాస్య నందితకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. అయితే దురదృష్టవశాత్తూ ఆమె రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. మే 13న ఉపఎన్నికల జరుగనుంది. కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ గణేష్ పోటీ చేయనున్నారు. ఈ మేరకు ఆయన పేరును ఖరారు చేస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. శ్రీ గణేశ్ _ _ _ ఇటీవలే బీజేపీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ తరపున లాస్య నందిత విజయం సాధించారు. బీజేపీ తరపున పోటీ చేసిన శ్రీ గణేశ్ కు 41 వేల ఓట్లు రాగా... నందితకు 59 వేలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో 17,169 ఓట్ల తేడాతో నందిత విజయం సాధించారు. ఇక కాంగ్రెస్ తరపున గద్దర్ కుమార్తె వెన్నల పోటీ చేయగా...20,825 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. అయితే ఈసారి వెన్నెలకు కాకుండా.... పార్టీలో చేరిన శ్రీ గణేశ్ కు అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

## లగ్జరీ వాచీల స్మగ్లింగ్ కేసు

తన ప్రమేయంలేదని, తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో ముహమ్మద్ ఫహెర్దీన్ ముబీన్ నుంచి స్వాధీనం చేసుకున్న రెండు లగ్జరీ వాచీలుపాటెక్ ఫిలిప్ 5740, బ్రెగ్యుట్ 2759 ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా స్మగ్లింగ్ జరగవచ్చని కోర్టు భావించడంతో స్మగ్లర్ నవీన్ కుమార్ ముందస్తు బెయిల్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. హర్ష రెడ్డి ప్రమేయంపై విచారణ జరిపి నవీన్ కుమార్‌ను అరెస్టు చేయాలని ఆలందూరు కోర్టు పోలీసులను ఆదేశించింది.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉండదు

జయభేరి, వరంగల్, ఏప్రిల్ 7:

భారత రాష్ట్ర సమితి పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చేందుకు బీఆర్ఎస్ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. జనగామలో జరిగిన రైతు సదస్సులో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ పేరు మార్పు అంశంపై స్పందించారు. బీఆర్ఎస్ను టీఆర్ఎస్ గా మారుస్తామని.. స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపునే పోటీ చేస్తామన్నారు. కొద్ది రోజులుగా బీఆర్ఎస్ నేతల్లో పార్టీ పేరును మళ్లీ బీఆర్ఎస్ గా మార్చాలన్న డిమాండ్ ఊపందుకుంటోంది. పార్టీ ఘోర పరాజయం తర్వాత తెలంగాణ భవన్కువాస్తు మార్పులు చేస్తున్నారు. అయితే వాస్తు అనేది నమ్మకమని.. కానీ పార్టీ పేరును మార్చడం అనేది చాలా ముఖ్యమని పార్టీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం బీఆర్ఎస్ ను మళ్లీ టీఆర్ఎస్ గా పేరు మార్చాలని గులాబీ శ్రేణుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ పార్టీ అయిన టీఆర్ఎస్లో తెలంగాణను తొలగించి భారత రాష్ట్ర సమితిగా మార్చడంతో తెలంగాణ ప్రజలతో ఎమోషనల్ కనెక్షన్ మిస్ అయినట్లుగా క్యాడర్ భావిస్తోంది. దీంతో ఓటర్లు బీఆర్ఎస్ ను తిరస్కరించారని కొందరు తెలంగాణవాదులు విశ్లేషిస్తున్నారు. అ పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించడం వల్ల ఆ పార్టీ అస్థిత్వానికి ప్రమాదంగా మారిందని బీఆర్ఎస్ నేతల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనే లక్ష్యంగా 2001 వ సంవత్సరంలో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని 22 సంవత్సరాల తర్వాత 2022 భారత రాష్ట్ర సమితిగా మార్చింది. జాతీయ పార్టీగా దేశంలో అగ్గిపెడతానని కేసీఆర్ నమ్మకంతో ప్రకటించేవారు. పార్టీ విస్తరించేందుకు మహారాష్ట్రంలో బిఆర్ ఎస్ తరపున అనే సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీ పేరు మార్చిన తర్వాత చాలా ఎన్నికలు ఇతర రాష్ట్రాల్లో వచ్చినా పోటీ చేయలేదు. చివరికి కర్నాటక ఎన్నికల్లో పోటీ చేయలేదు. తెలంగాణలో ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చాలా మంది ఒకే అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే .. పేరు మార్పు వల్లే ఓడిపోయామని. మళ్లీ టీఆర్ఎస్ గా మార్చాలని కడియం శ్రీహరి వంటి వారు మూడు నెలల కిందటే డిమాండ్ చేశారు. చివరికి ఆయన కూడా పార్టీ మారిపోయారు. టిఆర్ఎస్ అనేది తెలంగాణ సెంటిమెంట్ తో పుట్టిన పార్టీ. దీనిని బిఆర్ ఎస్ గా మార్చగానే పార్టీ సెంటిమెంటుకు దూరమయింది. అదే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. అందువల్ల మళ్లీ తెలంగాణ ప్రజలకు దగ్గిరయ్యేందుకు పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సమితిగా పునరుద్ధరించాలనేది చాలా మంది హైకమాండ్కు చెబుతున్న మాట. ఆ తర్వాత చాలా మంది నేతలది అదే అభిప్రాయం. ఎర్రబెల్లి దయాకర్ రావు స్టేట్మెంట్ ను బట్టి.. పార్టీ పేరు మళ్లీ టీఆర్స్ గా మారనుంది. దీనికి అవసరమైన న్యాయపరమైన ప్రక్రియను ఆ పార్టీ ప్రారంభించినట్లగా తెలుస్తోంది.

# 500 రూపాయల అదనపు బోనస్ ఇస్తారో.. లేదో చెప్పండి

▶▶ తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో వుంది.. కేటీఆర్

జయభేరి, సిరిసిల్ల :



సిరిసిల్లలో రైతు దీక్ష కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతు బంధు కోసం మేము 7500 కోట్లు పెట్టినం. కానీ కాంగ్రెసోడు వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చి రైతు బంధు బంద్ పెట్టింది. తెలంగాణలో వ్యవసాయ సంక్షోభంలో ఉంది. ఇంత త్వరగా రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం గురించి మాట్లాడుకోవాల్సి రావటం బాధాకరం. కాంగ్రెస్ హామీలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. ఎర్రటి ఎండల్లోనూ కేసీఆర్ రైతుల కోసం బయటకు వచ్చి నేనున్నా అని వారికి భరోసా ఇస్తున్నారు. కేసీఆర్ బాటలో నడుస్తూ రైతుకు అండగా ఉండేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సైతం రైతు దీక్ష కార్యక్రమం చేస్తున్నాయి. ఎన్నికల కోడ్ తో రేవంత్ రెడ్డి పాలన అధికారం నా చేతిలో లేదు అంటున్నాడు. ఆయనకు ఉన్న అవగాహన అది. అందుకే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే రైతు హామీల పైన మేము ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు స్పష్టంగా చెప్పండి.

500 రూపాయల అదనపు బోనస్ ఇస్తారో, లేదో చెప్పండి. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఎన్నికల కమిషన్ కి ఉత్తరం రాయండి. 500 రూపాయల బోనస్ తో పాటు, రైతుల పంట నష్టానికి ఎకరానికి రూ. 25 వేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. మా పార్టీ తరపున కూడా మద్దతు ఇస్తాం. ఈసీ అందుకు ఒప్పుకోకుంటే వెంటనే ప్రతి రైతు అమ్మిన బియ్యం గింజను లెక్కలోకి తీసుకొని ఎలక్షన్లు ముగిసిన వెంటనే వారికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లించాలి. రైతులకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు ఎన్నికల కమిషన్ సాకు చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తంలో ఉన్న 300 పిల్లర్లలో రెండు, మూడు పిల్లర్లలో సమస్య వస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్ ను విఫల ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. రాజకీయ లబ్ధి కోసమే లక్షల ఎకరాల పంట పొలాలను కాంగ్రెస్ ఎండబెట్టింది. కొట్టుకుపోయిందన్న కాళేశ్వరంలో నంది పంపు హౌస్ ఎట్ల ప్రారంభమైంది. ఇప్పుడు నీళ్లను ఎట్ల పారిస్తున్నారు? డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా? వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలె. రైతుల తరఫున మనం కొట్లాడకుంటే కాంగ్రెస్ పార్టీ హామీలను పక్కన పెడుతుంది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఇచ్చిన అన్ని హామీలను ఎగకొడుతారు. హామీలు అమలు చేయకున్నా ప్రజలు ఓటు వేశారని చెప్తారు. రేవంత్ రెడ్డి తన వంద రోజుల పాలనకు రెఫరెండం అంటున్నాడని అన్నారు.

మరి కాంగ్రెస్ పార్టీ హామీల ద్వారా ప్రయోజనాలు పొందిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటు వేయండి. రైతుభరోసా, 4000 పెన్షన్, 2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ ఓటు వెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటు వేయండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి కొరత ఉన్నది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం. రేపటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గులాబీ కండువా కప్పుకొని వెళ్లి... ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీద్దాం.

మీ 500 రూపాయల బోనస్ ఏమైంది అని ప్రశ్నిద్దాం. రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని మనం ప్రశ్నిద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికి గుర్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 70 ఏళ్ల వయసులో కేసీఆర్ రైతుల కోసం కొట్లాడుతుంటే...రైతులు ఆత్మహత్య చేసుకుంటే ముఖ్యమంత్రి మాత్రం క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు. ముఖ్యమంత్రి అనేటోడు లంకె బిందెల కోసం వెతుకుతారా? ముఖ్యమంత్రి చేయాల్సింది రాష్ట్రానికి ఆదాయం పెంచటం. పెట్టుబడులు తేవటం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటం. మంది పిల్లలను మా పిల్లలు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవటం సిగ్గు చేటని అన్నారు.

30 వేల ఉద్యోగాలు ఇచ్చినా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి... మీ ప్రభుత్వం వచ్చినంక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తన ఖతాలో వేసుకుంటే నడవది రేవంత్ రెడ్డి. 30 వేల ఉద్యోగాలు పక్కన పెట్టి... ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇయ్యాల్సిందే. ఈరోజు ఒకవైపు రైతన్న ఇంకోవైపు నేతన్న ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. వారికోసం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తాం. నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం. బీజేపీ నేత ఈటల రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతుండు. బీజేపీ రుణమాఫీ గురించి మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే. ఇదే మోడీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది నిజం కాదా? ఇదే బీజేపీనాయకులు రైతులను జీపులతో తొక్కి చంపింది. రైతులకు రుణమాఫీ అనుచితం అన్నది ఇదే నాయకులు కదా? అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీల కోసం పద్నాలుగున్నర లక్షల కోట్లు మాఫీ చేసిన నాయకులు రైతుల గురించి మాట్లాడడం దారుణమని అన్నారు.



## ఛీ.. ఛీ... చిర్యాల!



ఇదేంది !? పర్మిషన్లు ఉన్నాయా!? నీకు ఎవరు పర్మిషన్లు ఇచ్చారు!? జిహెచ్ఎంసి పర్మిషన్ ఏది!? అని నిలదీసిన ప్రతి ఒక్కరిని సదరు అక్రమ నిర్మాణదారుడు.. నన్నే అడుగుతావురా... అంటూ బండబూతు పురాణాలతో తన నోటికి పదును పెడుతూ రౌడీయిజాన్ని చెలాయిస్తున్నాడు. ఈయన పేరుకే మాజీ సర్పంచ్... కాని ముఖ్యమంత్రి కంటే ఎక్కువ!? అన్నట్టుగా ఈయన గారి ప్రవర్తన, తీరు, నడవడిక ఎవ్వరికీ నచ్చడం లేదు.. బాధ్యత గల వ్యక్తులు ఎవరైనా ఎలా కడుతున్నావు!? అని అడిగితే... హెచ్ఎండిఏ పర్మిషన్ కోసం వెళ్తున్న అంటూ అడిగిన వారికి బెదిరింపు.. దోరనులతో సమాధానాన్ని దాటవేస్తాడు. అంతెందుకు నీకు పర్మిషన్లు సరిగ్గా లేవు!? ఇలా చేస్తే షెడ్డు నిర్మాణాలు చేయకూడదు!? అన్న సదరు ప్రభుత్వ గ్రామ కార్యదర్శి నిలదీసి పని ఆపివేశారు... దాంతొ కోపోద్రకుడైన సదరు మాజీ సర్పంచి తన ప్రభుత్వ ఆఫీస్ దగ్గరికి వచ్చి, ఇష్టం వచ్చినట్టుగా అక్షరాల్లో రాయలేని విధంగా మాజీ గారు మాట్లాడిన మాటలు మానవత్వం ఉన్న మనిషి ఎవ్వడు మెచ్చడు.. ఏకంగా గ్రామ కార్యదర్శి పైనే రౌడీయిజం గుండా యిజం చేస్తూ అక్కడ ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. ఇక అసలు విషయానికి వస్తే కీసర మండలం చేర్యాల గ్రామ పరిధిలోని గ్రామ కంఠం పరిధిలో గత మూడు నెలలుగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నాడు సదరు మాజీ సర్పంచి గారు... ఇలాంటి ఈ అక్రమ నిర్మాణాలపై అక్రమ షెడ్లపై కీసర ప్రభుత్వ అధికారులు పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేశారు. నోటీసులు గీటీసులు మాకేం పని చేస్తాయి!? వాళ్ల పని వాళ్ళు చేసుకుంటారు.! నా పని ఏం చేసుకుంటా! అన్న రీతిగా.. మాజీ మాయాజాలం అంతా ఇంతా కాదు.. అందిన కాడికి భూమిని యదేచ్ఛగా దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలు విసురుతున్నాడు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను నిర్మించొద్దు.. వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. అంటూ అనేక నోటీసులు ఇచ్చిన విదంగా పనిచేసిన గ్రామ అధికారులకు, గ్రామ సచివాలయంలో పనిచేసే అధికారుల కే రక్షణ లేకుండా పోతుంది... అని ఇదిగో ఈ కథనం ద్వారా మనకు అర్థం అవుతుంది. ఇక ఇదే విషయాన్ని చేర్యాల గ్రామంలో అక్రమ షెడ్ల నిర్మాణం జోరుగా సాగుతోందని కొంతకాలంగా అనేక దినపత్రికలలో ధారావాహికంగా వస్తున్న కథనాలకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలకు అసలు పొంతన లేకుండా పోతుంది. దీనిపై మీడియా వివరణ కోరగా తక్షణమే షెడ్ల నిర్మాణాలను ఆపేసిన అధికారులు ఆ షెడ్ లో యజమాని గ్రామ పరిధిలో తమ విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి పై ఇలా దురుసుగా రౌడీయిజంతో ప్రవర్తించి కార్యదర్శిని బండబూతులతో తిట్టడం ఇప్పుడు సర్వత్రా ఆగ్రహ ఆవేశాలకు నెలవుతోంది. చీర్యాల గ్రామ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకునే నాధుడే లేకపోయాడు. కానీ నిజాయితీగా పనిచేసిన గ్రామ కార్యదర్శి నిలదీస్తే అతన్ని బండ బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేశాడు ఈ మాజీ గారు.. ఇలాంటి వారిని వెంటనే పోలీసులకు అప్పజెప్పి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రత్యక్షంగా చూసిన స్థానికులు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఓ పత్రిక విలేకరి పై దురుసుగా ప్రవర్తించినందుకు గాను జర్నలిస్టు సంఘాలు కూడా ఆందోళనకు శ్రీకారం చుడుతున్నాయి.. ఇలాంటి మాజీలే ఇంత రౌడీయిజం చెలయిస్తుంటే..! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా!? లేదంటే చేర్యాల గ్రామం పై చర్య తీసుకుంటుందో! లేదో!? వేచి చూడాల్సిందే...!




## తెలంగాణలో మరో కొత్త పథకం.. వారికి ఏడాదంతా పని..!

జయభేరి, యాదాద్రి భువనగిరి :

చేనేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటీవల లేఖ రాసిన సంగతి తెలిసిందే. నేతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందని నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆదుకోరా ? ఆయన ప్రశ్నించారు. నేతన్నల బతుకులు ఆగమయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని మండిపడ్డారు. గతంలో మాదిరే నేతన్నలకు చేతినిండా అర్డర్లు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు చేనేత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు ఈ నేపథ్యంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని నేత కార్మికుల కోసం త్వరలో కొత్తగా ' నేతన్న భరోసా ' పథకాన్ని ప్రవేశపెట్టనుంది. చేనేత, పవర్లూమ్ కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాన్ని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు . రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు, హ్యాండ్లూమ్ పార్కు పునరుద్ధరణ, కొత్త పవర్లూమ్ క్లస్టర్ల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కొత్త సాంకేతిక వస్త్ర విధానాన్ని ఆవిష్కరించాలనికాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని చేనేత సంఘాలకు పని కల్పించే చర్యలు చేపట్టిందని.. ఇప్పటికే రూ.53 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసిందని ఓ ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. గతంలో చేనేత సహకార సంఘాలకు పెండింగ్లో ఉన్న రూ.8.81 కోట్ల బకాయిలను విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం టెస్కోలో లభ్యంకాని వస్త్రాలకు నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ తీసుకుంటే తప్ప ప్రైవేటు ఏజెన్సీల నుంచి కొనుగోలు చేసే అవకాశం ఉండదు.

# ఈ దుర్వాసన భరించలేకపోతున్నాం సారు..





▶▶ రోడ్డు వెంట పొంగి పొర్లుతున్న డ్రైనేజీ కంపు నీరు ప్రజల మీద పడి తీవ్ర ఇబ్బందుల పాలు.

▶▶ ఎండాకాలం నీటి ఇబ్బందులు ఉన్న జీవనది పారినట్టుగా పార్శీగుట్టలో మురుగు నీరు..

▶▶ జిహెచ్ఎంసి పనులు అన్ని తూ తూ మంత్రంగానే సాగుతున్నాయనే ఆరోపణలు...

▶▶ ఇప్పటికైనా పార్శీ గుట్ట సంజీవపురం కాలనీ ప్రధాన రహదారి వెంట మురుగు నీరు ఆపాలని స్థానికుల అభ్యర్థన..

జయభేరి, పార్శీ గుట్ట :

గత వారం రోజుల నుంచి పార్సిగుట్ట సంజీవపురం కాలనీలో డ్రైనేజీ పొంగి పొరలిపోతున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఒకవైపు మంచినీళ్లు ఒకరోజు రావకపోవడంతో ఎంతోమంది జనాలు పక్కనే పబ్లిక్ ట్యాంక్ మంచినీళ్లు పట్టుకుంటుంటే ఇంకోవైపు ఈ మురుగనీరు చిమ్మి అందులో పడిపోతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు స్థానిక ప్రజలు... అసలే ఎండాకాలం డ్రైనేజీ పొంగింది అంటే కంపు వాసనతో రద్దీగా తిరిగే జనాలు పిల్లలు పసిపిల్లలు రోడ్డున వెళ్లే పాదాచారులు సైతం ఆ నీళ్లు మీద పడి దుర్వాసనకు గురై అనారోగ్యం పాలవుతున్నారు. నిత్యం రద్దీగా తిరిగే ఈ ప్రాంతంలో తూతూ మంత్రంగానే జిహెచ్ఎంసి అధికారులు పనులు చేసుకుంటూ కాలాన్ని వాయిదా వేసుకుంటూ వస్తున్నారు.. ఇలాగే సాగితే కాలనీలో పసిపిల్లలు వృద్ధులు, పెద్దవారు పాదచారులు విద్యార్థులు ముఖ్యంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. ఇప్పటికైనా ముషీరాబాద్ డివిజన్లో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న పార్సిగుట్ట సంజీవపురం కాలనీలో నిత్యం జీవనదుల కారుతున్న మురుగునీటిని శుభ్రం చేయకపోతే రానున్న రోజుల్లో పర్యవసానం దారుణంగా ఉంటుందని స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

# 'కొమురవెల్లి' టెండర్లలో గోల్‌మాల్

- స్వామివారికి శఠగోపం పెడుతున్న కాంట్రాక్టర్లు
- మార్కెట్ కంటే రెట్టింపు ధరలు

**జయభేరి, చేర్యాల, ఏప్రిల్ 7:**



కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవస్థానానికి నిత్యావసర వస్తువుల సరఫరాలో కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం టెండర్లలో కోట్ చేసిన విధంగా సరుకులు పంపిణీ చేయకుండా ఏటా రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు స్వామివారికి శఠగోపం పెడుతున్నారు.
నాణ్యమైన వస్తువులు సరఫరా చేస్తామని టెండర్లు దక్కించుకుని.. నాసిరకం వస్తువులు పంపిణీ చేస్తున్నారు. అంతేకాదు.. నాసిరకం వస్తువులకు కూడా మార్కెట్ ధరల కంటే రెట్టింపు రేట్లు వసూలు చేస్తూ దేవస్థానం సొమ్మును లూటీ చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ బడా కాంట్రాక్టర్.. దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో కుమ్మక్కై.. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలన్నింటినీ తన గుప్పిట పట్టుకుని ఇలా మోసానికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
నాసిరకం సరుకుల సరఫరాను అరికట్టాల్సిన దేవాదాయశాఖ విజిలెన్స్, ఇతర శాఖలు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని విమర్శలొస్తున్నాయి. కొమురవెల్లి ఆలయానికి పంపిణీ చేసే వస్తువుల హక్కుల టెండర్లను ఆ బడా వ్యాపారికి చెందిన మూడు సంస్థలు 20 ఏండ్లుగా దక్కించుకుంటున్నాయి. తాజాగా 202425 సంవత్సరానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయింది.
ఇక దేవాదాయశాఖ కమిషనర్ టెండరు ఖరారు చేస్తే.. మునుపటిలాగే టెండరుదారుడు మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసే అవకాశం ఉందని, సంబంధిత శాఖ అధికారులు మార్కెట్ ధరల మేరకు సరుకులు సరఫరా చేసే వారికి టెండరు అప్పగించాలని భక్తులు కోరుతున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలతోపాటు మిగిలిన రోజుల్లో లడ్డూ, పులిహోర, నిత్యాన్నదానం, స్వామివారికి నిత్యనివేదన, వీఐపీలు, భక్తులకు అన్నదానం తదితర వాటి కోసం ఏటా ఆలయానికి నిత్యావసర వస్తువులు అవసరం అవుతాయి.
ఆలయ అధికారులు వస్తువులను నేరుగా కొనుగోలు చేయకుండా, సరుకులు కొనేందుకు ఆన్‌లైన్‌లో టెండర్లను పిలుస్తారు. తక్కువ ధరలకు సరుకులను పంపిణీ చేస్తామని పలు వ్యాపార సంస్థలు, ట్రేడర్స్ వారు ధరలను కోట్ చేసి ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు చేస్తారు. పంపిణీదారులు 'ఏపీసీ మరియు హెచ్‌ఆర్ఐ ఎండోమెంట్స్ ఆక్ట్ 30/87' ప్రకారం..నిబంధనలకు లోబడి సరుకులు పంపిణీ చేయాలి. ఆలయ అధికారులు ఆన్‌లైన్‌లో దాఖలు చేసిన టెండర్లను తెరిచి అందులో తక్కువ ధరలకు, ఆలయం పార్మాట్‌లో ఎవరైతే సరుకులు సరఫరా చేసేందుకు ముందుకు వస్తారో.. వారికే ఏడాదిపాటు టెండరు హక్కులను అప్పగిస్తారు. కొమురవెల్లికి సిద్దిపేట, గజ్వేల్, చేర్యాల తదితర పట్టణ కేంద్రాలు దగ్గరగా ఉన్నప్పటికీ.. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ సంస్థ యాజమాన్యం దేవాదాయశాఖలో కొందరు అధికారులతో కుమ్మక్కై.. టెండరు తమకు అనుకూలంగా వచ్చే విధంగా కఠినమైన నిబంధనలను తయారు చేయించి స్థానికులు టెండర్లలో పాల్గొనకుండా చేస్తున్నారు.
దీంతో సమీపంలో ఉన్న వ్యాపారులు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేసేందుకు ముందుకొచ్చినప్పటికీ.. కఠినమైన నిబంధనలు వారిని ఆన్‌లైన్ టెండర్‌లో పాల్గొనకుండా చేస్తున్నాయి. అయితే.. ఆన్‌లైన్‌లో హక్కులు పొందిన సంస్థ లేదా ట్రేడర్స్ వారు ఆలయవర్గాలు తెలిపిన తేదీ నుంచి సంవత్సరంపాటు పార్మాట్ ప్రకారం ఐఎస్ఐ, బ్రాండెడ్ వస్తువులను సరఫరా చేయాలి. సంస్థ నుంచి ఆలయానికి సరఫరా చేసిన సరుకులను అధికారులు లేదా సెక్షన్ ఇన్‌చార్జి వాటిని పరిశీలించి సెంట్రల్ స్టోర్‌లో భద్రపరిచి రికార్డులో నమోదు చేసిన అనంతరం పంపిణీ దారులకు ఆలయం నుంచి బిల్లులు చెల్లిస్తారు. సంవత్సరం పాటు సరఫరా చేసే వస్తువులలో కేవలం బ్రహ్మోత్సవాల కాలంలోనే మూడో వంతు వినియోగిస్తారు. ఇదేఅదనుగా భావించి పంపిణీ దారులు నాసిరకం వస్తువులను సరఫరా చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు.



## రిజర్వాయర్ దగ్గర వాహనా తనిఖీలు

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి ఎస్సై బి. యాదయ్య వారి సిబ్బంది SST టీం తో కలిసి గోడకొండ సమీపంలో రిజర్వాయర్ దగ్గర వాహనాలు తనిఖీ చేయుచుండగా లోక్సభ ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా మారపోగు సుబ్బారావు తండ్రి ఏసోబు గ్రామం సుబ్బయ్య గూడెం కృష్ణాజిల్లా అను వ్యక్తి నుండి 70 వేల రూపాయలను తరలిస్తుండగా పట్టుబడి చేసి స్వాధీనం చేసుకొని అక్కడే పంచనామా నిర్వహించి ఆ డబ్బులను డిటిఓ నల్గొండ గారికి అప్పగించడం జరిగినది అని తెలియజేసినారు.

## బీజేపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది

- ఈటల జామున




**జయభేరి, మేడ్చల్ :**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు ఆయన సతీమని మద్దతుగా నిలచారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన మహిళ ఆత్మీయ సమ్మేళనంలో ఈటల జామున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ మల్కాజిగిరి ప్రజలు బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఈటల జామున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు అమరం సరస్వతి, సముద్రాల హంసారాణి, దొడ్ల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, మహిళ మోర్చా అధ్యక్షురాలు నవాణిత, నాయకులు రవీందర్ గౌడ్, కిషన్, శ్రీధర్,నవీన్,నాగరాజు,విక్రమ్, అరుణ్,అభిలాష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.గుండ్లపోచంపల్లి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజకుమారి సుధాకర్, గుండ్ల పోచంపల్లి కోఆప్షన్ సభ్యుడు చిన్నపరెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.సీనియర్ నాయకులు మరేపల్లి సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు చిన్నప రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం గత 2 సంవత్సరాలు అభివృద్ధికి సహకరించకపోవడంతోనే ప్రభుత్వం మారాక కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్నామని కాంగ్రెస్ పార్టీ తమకు అభివృద్ధి విషయంలో సహకరిస్తుందని నమ్మకంతోనే కాంగ్రెస్లో చేరామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్ యాదవ్, ఎల్లయ్య, రవి, శ్రవణ్ బాలస్వామి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా అక్రమంగా ఐదు అంతస్తుల భవన నిర్మాణం

- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్

**జయభేరి, కామారెడ్డి, ఏప్రిల్ 07 :**

కామారెడ్డి మున్సిపల్ పర్మిషన్ లేకుండా అక్రమంగా ఐదు అంతస్తుల భవనం నిర్మాణం పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 44వ వార్డు తిలక్ రోడ్డు పాత సిండికేట్ బ్యాంక్ స్టేట్ కాలనీలో 20 పిట్ల రోడ్డులో అక్రమంగా మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల భవనం కట్టడం జరుగుతుందని కాలానికి చెందిన ఎర్ర శ్రీనివాస్, మాయ సుభాష్ తెలిపారు. గత నెల మార్చి 4 వ తేదీన కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే మున్సిపల్ అధికారులు వచ్చినప్పుడు పనులు నిలిపివేస్తున్నారని, మళ్లీ వారు వెళ్లిపోయిన తర్వాత పనులు యధా విధంగా నడిపిస్తున్నారని, మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల భవనం కడుతున్న సత్యనారాయణ పైన చర్యలు తీసుకొని భవన నిర్మాణం నిలిపివేయాలని ఇప్పుడే ట్రాఫిక్ తో ఇబ్బందులకు గురి అవుతున్నామని, భవనం పూర్తి అయిన తర్వాత 20 పిట్ల రోడ్డులో వాహనాలు పెట్టడానికి చాలా ఇబ్బందులు గురి కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తను భవనం నిర్మించేటప్పుడు మా ఇంట్లోకి నీళ్లు వస్తున్నాయని చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్ముల సురేష్ మోత్కూరు సంతోష్ పాల్గొన్నారు.



## మెట్రో రైల్లో రాయితీలకు కోత

- వీకెండ్, సెలవు రోజుల్లో 10 శాతం రాయితీ ఎత్తివేత
- అన్నింటికీ కోతలు పెట్టిన ఎల్ అండ్ టీ మెట్రో
- భారంగా మారిన మెట్రో ప్రయాణం

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థల్లో అత్యంత కీలకమైనది మెట్రోరైలు. ఆర్టీసీ బస్సులు, ఎంఎంటీఎస్ రైళ్లు ఉన్నా, మెట్రోరైలు ప్రయాణం మాత్రం ఎంతో ప్రత్యేకత అనేలా ఉంటుంది. అలాంటి మెట్రోలో నగరవాసులు ప్రయాణించాలంటే భారంగా భావిస్తున్నారు. ఆదరణ పొందిన ప్రజా రవాణాను మరింతగా ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాల్సిన ఎల్అండ్‌టీ మెట్రో సంస్థ రాయితీలకు కోత విధిస్తున్నది.
నగరంలో మెట్రో ప్రయాణం అంటే కాస్త ప్రియమే అయినా, నిర్ణీత సమయంలో నిర్దేశిత గమ్యస్థానానికి చేర్చుతు న్నది. అలాంటి మెట్రోను ఎక్కువమంది ప్రయాణికులకు అందుబాటులో ఉంచాల్సిన సంస్థ దూరం చేసేలా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటివరకు సెలవు రోజుల్లో హైదరాబాద్ మెట్రోరైలులో ప్రయాణించేందుకు సూపర్ సేవర్ ఆఫర్ ఉండేది.
ఏడాదిలో నిర్ణయించిన 100 సెలవుల్లో ప్రయాణం చేసేందుకు వీలుగా సూపర్ సేవర్ కార్డును మెట్రో అధికారులు తీసుకొచ్చారు. రూ.59 సెలవు రోజుల్లో 57 మెట్రో స్టేషన్ల పరిధిలో ఎంత సమయమైనా తిరిగే అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఈ ఆఫర్ మెట్రో ప్రయాణికులకు అందుబాటులో లేదు. అదేవిధంగా 10 శాతం రాయితీతో కూడిన మెట్రో సువర్ణ ఆఫర్‌ను కూడా ఎత్తివేసింది. ప్రస్తుతం ఎలాంటి టికెట్ రాయితీ ఆఫర్లు మెట్రోలో లేకపోవడంతో ప్రయాణికులు టికెట్ చార్జీలను భారంగా భావిస్తున్నారు.

## విస్తృతంగా తనిఖీలు

- రూ.12.62 కోట్ల నగదు సీజ్



**జయభేరి, హైదరాబాద్ :**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.12.62 కోట్ల మేర నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. కోటి 73 లక్షల 60వేల 502 రూపాయల విలువజేసే ఇతర వస్తువులు, రూ.19,380 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 141 మందిపై కేసులు నమోదు చేసి, 136 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 280 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరించామన్నారు. 185 మందిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు చెప్పారు. లైసెన్స్ ఉన్న 2409 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. గడిచిన 24గంటల వ్యవధిలో రూ.13.13 లక్షల నగదు, రూ.34 వేల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 22.44 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నగదు, ఇతర వస్తువులపై 11 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరించామని, నలుగురిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు తెలిపారు.

# బోడుప్పల్లో బిఆర్ఎస్ కు బిగ్ షాక్

- కాంగ్రెస్ గూటికి ఐదుగురు కార్పొరేటర్లు
- బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా
- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- ఫలించిన తోటకూర వజ్రేష్ యాదవ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి మంతనాలు

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రాష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో.. బిఆర్ఎస్ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, బుక్యా సుమన్, లావణ్య శేఖర్ రెడ్డిలు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.









# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పీర్జాదిగూడ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అద్వర్యంలో... పిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ తో పాటు కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, పీర్జాదిగూడ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కార్పొరేటర్లు మాడుగుల చంద్రకళ చంద్రా రెడ్డి,పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి,అల్వాల సరిత దేవేందర్, తుముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీదర్ రెడ్డి,బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి,యసారం మహేశ్వరి మహేష్,బొడిగే స్వాతి కృష్ణ గౌడ్,బచ్చా రాజు,సుమలత సత్యనారాయణ,నవీన్ రెడ్డి,అమర్ సింగ్,కో ఆప్షన్ సభ్యులు రాందాస్ గౌడ్,చిలుముల జగదీశ్వర్ రెడ్డి,ఇర్ఫాన్

# మూవీభేరి



# ఆ ఇంటిని నేను కొనట్లేదు

బాలీవుడ్ హీరోయిన్ ఆదా శర్మ ప్రస్తుతం వరుస బ్లాక్ బస్టర్‌లను అందుకుంటుంది. గతేడాది 'ది కేరళ స్టోరీ'తో మంచి సక్సెస్ అందుకున్న ఈ భామ ఈ ఏడాది 'బస్తర్' మూవీతో మరో హిట్‌ను ఖాతాలో వేసుకుంది. అయితే ఈ భామ తాజాగా దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని కొనుగోలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారీ ధరకు ఈ ఇంటిని ఆదా శర్మ దక్కించుకుబోతున్నట్లు పలు కథనాలు వెలుబడ్డాయి. అయితే ఈ వార్తలపై తాజాగా ఆదాశర్మ స్పందించింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆదా శర్మ.. మీరు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని కొనుగోలు చేస్తున్నారా.. అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ భూమ్మీద లేని వ్యక్తి గురించి ఇష్టం వచ్చినట్లు రాయడం, మాట్లాడటం కరెక్ట్ కాదు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ గొప్ప నటుడు. మంచి సినిమాలు తీశారు. సుశాంత్ గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత. సుశాంత్ ఇంటిని నేను కొనడానికి వెళ్లలేదు. కేవలం చూడడానికి మాత్రమే వెళ్లాను. కానీ మీడియా నేను కొనుగోలు చేస్తున్నట్లు రాసింది. ఒకవేళ ఇల్లు కొనాలి అనుకుంటే ముందు మీడియా వాళ్ళకి చెబుతా అప్పటివరకు వెయిట్ చేయండి. ప్రస్తుతం ప్రేక్షకుల గుండెల్లో ఉన్న అందుకే ఇల్లు అవసరం లేదు అంటూ ఆదా శర్మ వెల్లడించింది.




# నేడు పుష్ప -2 టీజర్‌ని విడుదల

'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్‌తోపాటు జాతీయ ఉత్తమనటుడిగా అవతరించాడు అల్లు అర్జున్. దర్శకుడిగా సుకుమార్‌కీ, కథానాయికగా రష్మికకు ఈ సినిమా దేశవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆగస్ట్ 15న ఈ చిత్రానికి సీక్వెల్ అయిన 'పుష్ప 2 ది రూల్' విడుదల కానున్న విషయం తెలసిందే. ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా ఈ సినిమాపై అంచనాలున్నాయి. సోమవారం అల్లు అర్జున్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని ఆదివారం విడుదల చేశారు. ఈ స్టిల్‌లో ఫెరోషియస్‌గా, పవర్‌ఫుల్‌గా ఉన్న బన్నీని చూడొచ్చు. ఈ ఏడాది అల్లు అర్జున్‌కి బాగా కలిసొచ్చిందనే చెప్పాలి. ఈ ఏడాదే ఆయన జాతీయ ఉత్తమనటుడిగా అవార్డు అందుకున్నారు. ఈ ఏడాదే ఆయన మైనపు విగ్రహాన్ని దుబాయ్‌లో ఏర్పాటు చేశారు. ఈ ఏడాదే 'పుష్ప2' కూడా రానుంది. ఈ సినిమాతో మరోసారి ఆయన నట విశ్వరూపం చూస్తారని మేకర్స్ చెబుతున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, దర్శకత్వం సుకుమార్.బి.



# ఎమోషనల్ థ్రిల్లర్ శబరి..

## వరలక్ష్మీ శరత్‌కుమార్ నటన అద్భుతం

వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రధానపాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం 'శబరి'. అనిల్ కాట్జ్ దర్శకుడు. మహేంద్రనాథ్ కూండ్ల నిర్మాత. మే 3న సినిమా విడుదల కానుంది. 'ఇదో స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్. కథ, కథనాలు కొత్తగా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి. వరలక్ష్మీశరత్‌కుమార్ కెరీర్‌లోనే భిన్నమైన సినిమా అని చెప్పొచ్చు. ఇందులో ఆమె నటన అద్భుతం అనిపిస్తుంది. తమిళ వెర్షన్ ఫస్ట్‌కాపీ చూశాం. చాలా బావుంది. తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు సైతం పూర్తయ్యాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే ఈ సినిమాను మే 3న విడుదల చేయనున్నాం' అని నిర్మాత చెప్పారు. గణేశ్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపి, సునయన, రాజశ్రీ నాయర్, మధునందన్, రషిక బాలి, వైవా రాఘవ, ప్రభు తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రాహుల్ శ్రీవాత్సవ, నాని చమిడిశెట్టి, సంగీతం: గోపీసుందర్, సమర్పణ: మహర్షి కూండ్ల, నిర్మాణం: మహా మూవీస్.

# రూ.100 కోట్ల క్లబ్‌లో 'టిల్లు స్క్వేర్'

స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఈ సినిమా మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ డే రోజే వరల్డ్ వైడ్‌గా రూ. 23.7 కోట్ల రాబట్టిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ సినిమా 10 రోజుల్లో రూ.101 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైనమెంట్స్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది. డీజే టిల్లుకు సీక్వెల్‌గా ఈ మూవీ రావడంతో ప్రేక్షకులు ఎగబడి ఈ సినిమాకు వెళుతున్నారు. ఇక రానున్న4 రోజులు ఉగాది, రంజాన్ పండుగలు ఉండడంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటించిన ఈ చిత్రంను మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీ చరణ్ పాకాల, రామ్ మిరియాల సాంగ్స్, తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రిన్స్, మురళిధర్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com